మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

20.03.2025 గురువారం Wednesday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 336 | పేజీలు : 8 Pages : 8 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్





# రూ.3,04,965 కోట్లు

## ఇదీ తెలంగాణ బడ్జెట్

### ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు
రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లు
మూల వ్యయం రూ.36,504 కోట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం రెండో బడ్జెట్‌ను ప్రవేశపె ట్టింది.. తెలంగాణ అసెంబ్లీలో బుధ వారం ఆర్థిక మంత్రి భట్టి విక్రమా ర్క 3,04,965 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రెవెన్యూ వ్య యం రూ.2,26,982 కోట్లు, మూల ధన వ్యయం రూ.36,504 కోట్లుగా చూపించారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క.. రూ.3.10 లక్షల కోట్ల అంచనాతో బడ్జెట్ ను రూపొందించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ పలు కీలక ప్రకటనలు చేశారు. అంతకు ముం దు ప్రజాభవ న్‌లోని నల్లపోచమ్మ ఆలయానికి డిప్యూటీ సీఎం భట్టి దంపతులు వెళ్లారు. 2025-26 వార్షిక బడ్జెట్ ప్రతులకు పూజలు చేశారు. ఆ పూజల అనంతరం ప్రజాభవన్ నుంచి అసెంబ్లీకి వచ్చారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్న భట్టి విక్రమార్క ముందుగా సీఎం రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. మండలిలో మంత్రి శ్రీధర్ బాబు బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్నారు.

**హైదరాబాద్, జనతా న్యూస్:** ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయిం పులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటిం చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయం లో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం.

మిగతా 2 లో



## ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

02

## పెనంలో నుంచి పొయ్యిలో..



- బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు

03

## ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్



- నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది
- అంకెలు ఎందుకు ఆగమా య్యాయో చెప్ప
- బడ్జెట్‌పై ఘాటు కేటీఆర్ విమర్శలు

03

## ఓం భూం.. బుష్



- బడ్జెట్ పేరుతో దారుణంగా మోసం
- పొంతన లేని కేటాయింపులు
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్
- కేంద్రమంత్రి బండి సంజయ్

03



## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్

### 2వేల మంది ఉద్యోగులతో ప్రారంభించేందుకు నిర్ణయం

- తెలంగాణ ప్రభుత్వంతో కీలక ఒప్పందం
- సీఎం రేవంత్ సమక్షంలో కుదిరిన ఎంవోయూ

**హైదరాబాద్, జనతా న్యూస్:** అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది

మిగతా 2 లో



## అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

- రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది
- సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

03

## పేదలవి కాదు పెద్దల ఇళ్లు కూల్చండి

హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం



03



## రేవంత్, కేటీఆర్‌కు ఊరట

ఇరు నేతలపై నమోదైన కేసులను కొట్టేసిన హైకోర్టు

03

## పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట



- గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు
- అసోంలో రూ. 10,601 కోట్లతో యూరియా కాంప్లెక్స్
- మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

04



## ఏ రంగానికి ఎంత బడ్జెట్?

- రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
- జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
- 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేడెట్ స్కూల్స్
- హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు
- ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు
- రైతు భరోసా: రూ. 18,000 కోట్లు.
- వ్యవసాయ రంగానికి : రూ.24,439 కోట్లు
- రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు
- సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం
- ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు
- త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ
- గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి
- రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం
- ఆనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు
- రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం
- 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ
- క్రీడలు రూ.465 కోట్లు
- అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు
- దేవదాయ శాఖ రూ.190 కోట్లు
- హెూంశాఖ రూ.10,188 కోట్లు
- చేనేత రూ.371 కోట్లు
- మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు
- పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు
- విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు
- వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు
- మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు
- నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు
- పర్యాటక శాఖ రూ.775 కోట్లు
- ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు
- మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు
- పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు
- పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు
- విద్యాశాఖ రూ.23,108 కోట్లు







## గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు?




**హైదరాబాద్, మార్చి 19:** హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్

**ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క**

**తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు**

**రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు**

**మూల వ్యయం రూ.36,504 కోట్లు**

**హైదరాబాద్, మార్చి 19:** 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశ పెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు.



## మూడోసారి బడ్జెట్.. సంతోషంగా ఉంది

**కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది.. బీఆర్ఎస్ భ్రష్టుపట్టించింది: భట్టి**

**హైదరాబాద్, మార్చి 19:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హెూదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.


# పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

- ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్
- అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు
- బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు
- మూలధన వ్యయం రూ.36,504 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు
- మహాలక్ష్మి కింద రూ.5,005 కోట్లు
- మహిళలతో రైస్ మిల్లులు, గోదాములు
- మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు
- రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మార్చి 19:** ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే....అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశారు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు- ఉందన్నారు. ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశు సంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. ఆరు గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ.600 కోట్లు,రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు,ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించారు.

# హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

మొదటి పేజీ తరువాయి



ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారంభించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కితో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను నియమించుకునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగుతుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్కెజెన్స్కి అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రంలోనూ ఇటు-వంటి కార్యక్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

# ఓం భూం.. బుష్

- బడ్జెట్ పేరుతో ప్రజలను దారుణంగా మోసం
- పొంతన లేని కేటాయింపులతో గారడీ
- 6 గ్యారంటీలకు పాతరేసేలా బడ్జెట్ రూపం
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు



**హైదరాబాద్, మార్చి 19:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ను పరిశీలిస్తే...డొల్ల అని తేలిపోయింది. ముఖ్యంగా గత బడ్జెట్ కేటాయింపులు, ఖర్చులను పరిశీలిస్తే పొంతనే లేదని తేలిపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా వెల్లడైందని, మొత్తంగా బడ్జెట్ తీరును విశ్లేషిస్తే... అబద్దాలు...అంకెల గారడీ...6 గ్యారంటీలకు పాతరేసేలా రాష్ట్ర బడ్జెట్ ఉందన్నారు బండి సంజయ్. ఓం భూం బుష్ అంటూ మాయ చేసేందుకే ప్రయత్నిస్తున్నట్లు- స్పష్టంగా కన్పిస్తోందన్నారు. అయినప్పటికీ బడ్జెట్ కేటాయింపులు పెంచి తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసేందుకు బడ్జెట్ ను సాధనంగా ఉపయోగించుకోవడం సిగ్గు చేటని ఆయన విమర్శించారు. పైగా 10 సార్లు చెబితే అబద్దమే నిజమైతుందనే నానుడిని బడ్జెట్ లో ప్రస్తావించిన కాంగ్రెస్ ప్రభుత్వం.... అదే ఒరవడిని కొనసాగించడం సిగ్గు చేటన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, ఆచరణకు ఏమాత్రం పొంతన లేని బడ్జెట్ ఇదని, 6 గ్యారంటీలను పూర్తిగా తుంగలో తొక్కేశారని ఆయన విమర్శించారు. మేనిఫెస్టోలో కాంగ్రెస్ పేర్కొన్న హామీలను పూర్తిగా గాలికొదిలేసినట్లు- ఈ బడ్జెట్ తో తేటతెల్లమైంది. గత ఆర్థిక సంవత్సరంలో 2 లక్షల 91 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆచరణలోకి వచ్చేసరికి రూ.2 లక్షల కోట్లు- కూడా ఖర్చయిన దాఖలాల్లేవు. కోతలు కోయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ ను మించిపోయింది. గతంలో దళిత బంధు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం 2023లో రూ.17 వేల కోట్లకు పైగా కేటాయించినా....ఆచరణలో మాత్రం నయాపైసా ఖర్చు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అదే దారిన నడుస్తోంది. గత బడ్జెటట్ లో ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున నిర్మిస్తామని పేర్కొంటూ ఇందిరమ్మ ఇండ్ల కోసమే రూ.7,500 కోట్లను కేటాయించిన ప్రభుత్వం ఆచరణలోకి వచ్చే సరికి నయా పైసా ఖర్చు చేయలేదు ఒక్క ఇల్లు కూడా కట్టియ్యలేదు. గత ఆర్థిక సంవత్సరంలో వైద్య రంగం అస్తవ్యస్తంగా మారింది. ఆసుపత్రుల్లో మందులిచ్చే పరిస్థితి లేదు. నేతన్నలను పూర్తిగా వంచించేలా బడ్జెట్ లో కోత విధించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ సంఘం ఏర్పాటు- ఊసు లేదు. ఇక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించింది. ఉద్యోగుల డీఏలు, పెండింగ్ సమ్యలు, పీఆర్సీ ప్రస్తావనే లేదన్నారు. కులగణన పేరుతో బీసీ రిజర్వేషన్లలో కోత విధించిన పార్టీ బడ్జెట్ కేటాయింపుల్లోనూ బీసీ కులాల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసింది. తెలంగాణలో వైద్య, విద్యా రంగాల దుస్థితి దారుణంగా ఉంది. సర్కారీ ఆసుపత్రుల్లో సూది, మందులు, కాటన్ కూడా లేక అల్లాడుతుంటే నిధులు పెంచకుండా పేద రోగులను గాలికొదిలేసింది. రైతు రాబందు రాజ్యంగా మార్చేలా బడ్జెట్ కేటాయింపులు చేయడం దుర్మార్గం. కేసీఆర్ ప్రభుత్వం ఏటా రూ.67 వేల కోట్ల అప్పు చేస్తే... రేవంత్ రెడ్డి ప్రభుత్వం 15 నెలల్లోనే రూ.1.58లక్షల కోట్లు అప్పు తీసుకురావడాన్ని చూస్తుంటే..... అప్పులు చేయడంలో, ఆస్తుల అమ్మడంలో, దివాళా తీయడంలో, ప్రజలపై భారం మోపడంలో, అబద్దాలను ప్రచారం చేయడంలో, అవినీతి, దోపిడీలో కేసీఆర్ ప్రభుత్వాన్ని మించిపోయినట్లు- కన్పిస్తోంది. కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 6 గ్యారంటీల అమలు కోసం ఈ బడ్జెట్ లో కేటాయింపులను చేసేలా సవరణలు చేయాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. అట్లాగే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రవేశపెట్టిన బడ్టెట్ కేటాయింపులకు, వాస్తవిక ఖర్చు వివరాలతోపాటు- కాంగ్రెస్ ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపులు, వాస్తవిక ఖర్చు వివరాలను ప్రజల ముందుంచాలని కోరుతున్నామని బండి సంజయ్ అన్నారు.

# పెనంలో నుంచి పొయ్యిలో..

**బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



**హైదరాబాద్, మార్చి 19:** అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. పదేళ్లపాటు- భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాథంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీ- లు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు' అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# పెద్దల ఇళ్లు కూల్చండి

**హైడ్రా తీరుపై హైకోర్టు ఆగ్రహం**

**హైదరాబాద్,మార్చి19 :** హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీ-సులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

# హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**హైదరాబాద్, మార్చి 19:** హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని కమిషనర్ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. నోటీసులు ఇచ్చి హైడ్రా లావాదేవీలు చేస్తుందన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపణలపై మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రంగనాథ్ స్పష్టతనిచ్చారు. హైడ్రా పేరు చెప్పి వసూళ్లకు పాల్పడే ఎవరినీ వదలబోమని, అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని రంగనాథ్ హెచ్చరించారు.

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

**నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది**

**అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప**

**బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కేటీఆర్**



హైదరాబాద్, మార్చి 19: ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్ధతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊసరవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊసరవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# అబద్దాలతో నిండిన బడ్జెట్

**వాస్తవ విరుద్ధంగా కేటాయంపులు**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**



**హైదరాబాద్, మార్చి 19:** తెలంగాణ బడ్జెట్‌పై మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు మేలు చేసేలా కాకుండా, పూర్తిగా అబద్దాలతో నిండిన బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రసంగాన్ని విమర్శిస్తూ, అది బడ్జెట్ ప్రసంగంలా కాకుండా రాజకీయ ప్రసంగంలా మారిపోయిందని అన్నారు. హరీష్ రావు ప్రకారం, బడ్జెట్‌లో పేర్కొన్న అనేక విషయాలు నిజాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా, వడ్డీ లేని రుణాల విషయాన్ని ప్రస్తావిస్తూ, కోటి మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామన్నది పూర్తిగా అబద్ధమని, అసలు వాస్తవం ఏమిటంటే 5 లక్షల రూపాయల వరకు మాత్రమే వడ్డీ లేని రుణం అందుబాటు-లో ఉందని తెలిపారు. అలానే, స్టిచింగ్ చార్జీల విషయంలో కూడా ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రకటించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.75 మాత్రమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదన్న విమర్శను ఖండించిన హరీష్ రావు, తమ హయాంలో 20 లక్షల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, ఇది ప్రభుత్వ రికార్డుల ద్వారా స్పష్టమవుతోందన్నారు. హరీష్ రావు మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తావిస్తూ, బడ్జెట్‌లో మహిళలకు రూ.2,500 ఇవ్వబోతున్నామని చెప్పినా, అసలు దీనిపై ఎలాంటి స్పష్టత లేదని అన్నారు. అంతేగాక, ఈ బడ్జెట్‌లో అందాల పోటీ-ల కోసం రూ.250 కోట్లు- కేటాయించారని ఎద్దేవా చేశారు. పింఛన్లను రూ.4,000 చేయలేదని, అలాగే లక్ష మంది లబ్ధిదారులను తొలగించారని హరీష్ రావు ఆరోపించారు. అదేవిధంగా, ప్రభుత్వం రైతులకు పూర్తిగా రుణమాఫీ చేశామని చెప్పినా, వాస్తవానికి ఎక్కడా అమలు చేయలేదని తెలిపారు.హరీష్ రావు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, రాష్ట్ర స్థూల ఉత్పత్తి తగ్గిపోయిందని, ప్రభుత్వం దివాళా తీసినట్టు-గా ఉందని విమర్శించారు. మద్యం ఆదాయం ద్వారా రాష్ట్రానికి రూ.50,000 కోట్లు వస్తున్నాయని చెప్పిన హరీష్ రావు, తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చేస్తారా అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# కృష్ణానది ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి..




**న్యూఢిల్లీ, మార్చి 19:** కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

# రేవంత్, కేటీఆర్‌కు ఊరట

**ఇరు నేతలపై నమోదైన కేసులను కొట్టేసిన హైకోర్టు**




**హైదరాబాద్, మార్చి 19:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# అనర్హులకే బీపీఎల్ ప్రయోజనాలు

**రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారింది**

**సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు**



**న్యూఢిల్లీ, మార్చి 19:** రేషన్ కార్డుల అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. రేషన్ కార్డు పాపులారిటీ కార్డుగా మారిందని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అర్హులకు రేషన్ కార్డులు అందడం లేదని సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తలసరి ఆదాయం పెరుగుతుందని చెప్పే రాష్ట్రాలు కూడా బీపీఎల్ కుటుంబాలు ఎక్కువ ఉన్నాయని చెబుతాయని ధర్మాసనం పేర్కొంది. పేదలకు న్యాయం చేస్తున్నామని చెప్పుకునేందుకే రాష్ట్రాలు రేషన్ కార్డుల లెక్కలు చెబుతున్నాయని.. వాస్తవానికి మాత్రం పేదలకు రేషన్ ఫలాలు అందడం లేదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది.



# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడు తున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు,మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మారాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. ఉపాధి అకాశాలు పెంచడం, ప్రజల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జివిస్టీ తదితర పన్నులను తక్షణం సమీక్షించాలి.

# పిల్లల దొంగల ముఠా అరెస్ట్..

- రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్



**హైదరాబాద్, మార్చి 19 :** చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ... 4లక్షలు, ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత ప్రక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

**గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు**

**అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్**

**మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు**



న్యూఢిల్లీ, మార్చి 19: పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఇంఫాల్‌లో మళ్లీ ఘర్షణలు

**పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు**


**ఇంఫాల్, మార్చి 19:** మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్, హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత.. ఇరువర్గాల మధ్య ఘర్షణ నెలకొంది.జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

# పాక్‌కు రక్షణ సమాచారం చేరవేత

**కాన్పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్ట్**

**లక్నో,మార్చి19 :** పాకిస్థాన్ గూఢచర్య సంస్థ ఐఎస్ఐకు దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని చేరవేస్తున్నాడన్న ఆరోపణలపై కాన్పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగిని ఉత్తర్‌ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం అధికారులు అరెస్ట్ చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో జూనియర్ వర్క్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న కుమార్ వికాస్ పాకిస్థాన్‌కు చెందిన ఏజెంట్‌తో కలిసి కుట్ర పన్నుతున్నట్లు- సమాచారం అందడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు- పేర్కొన్నారు. 2025 జనవరిలో ఓ మహిళా పాకిస్థాన్ ఏజెంట్‌తో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయం అయ్యిందని.. ఆమె తనను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (ఇఐఊర)లో ఉద్యోగం చేసే నేహాశర్మగా పరిచయం చేసుకుందని అన్నారు. అనంతరం ఫ్యాక్టరీకి సంబంధించిన సున్నితమైన విషయాలను అందించాలని..దానిని డబ్బులిస్తాని ముందు ఆశ చూపింది. అనంతరం అతడికి వలపు వల విసిరింది. దీంతో అతడు లూడో గేమ్ యాప్‌ను ఉపయోగించి సంస్థకు చెందిన సున్నితమైన పత్రాలు, పరికరాల వివరాలు, మందుగుండు సామగ్రి ఉత్పత్తికి సంబంధించిన డేటా, ఉద్యోగుల సమాచారం వంటివి ఆమెకు చేరవేశాడు. లీక్ అయిన సమాచారం వల్ల భారతదేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉన్నట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని ఇదే పాక్ ఏజెంట్ నేహా శర్మకు లీక్ చేస్తున్న ఫిరోజాబాద్‌లో హజ్రత్‌పుర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెకానిక్ రవీంద్ర కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మొదట స్నేహం పేరుతో అతడికి ఫేస్‌బుక్‌లో పరిచయమైన ఆమె అనంతరం అతడికి వలపు వల విసిరి..రక్షణ రంగానికి సంబంధించిన రహస్య సమాచారాన్ని, లేఖలను తీసుకున్నట్లు- తెలిపారు. ఇందులో గగన్‌యాన్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు- వెల్లడించారు.

# సాయం చేయడం అదృష్టం!



**తిరుమల, మార్చి 19 :** ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నంరుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లో నుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గం లో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళు - హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే.. తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

## రామాలయం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం తోటపల్లి గ్రామంలో ని రాజీవ్ రహదారికి ఆనుకొని ఉన్న రామాలయం దేవస్థానానికి వెళ్లే మార్గానికి సీసీ రోడ్డు నిర్మాణం కోసం, కేంద్ర హెూం శాఖ సహాయం మంత్రి మరియు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు, అట్టి సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు విచ్చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, నాయకులు సొల్లు అజయ్ వర్మ, బుర్ర మల్లేశం గౌడ్, బోయిన్పల్లి అనిల్ రావు, బోయిన్పల్లి వరుణ్ రావు, సుధీర్ రావు, సంఘ రవి, బుర్ర కిషన్ గౌడ్, జంగిడి కమలాకర్ రెడ్డి, తోటపల్లి గ్రామస్తులు బోయిన్పల్లి చందర్రావు, బోయిన్పల్లి శ్రీనివాసరావు, దుగ్యాని కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి...

**బీసీ,ఎస్సి, రిజర్వేషన్ కేటాయింపు పై**

**హుజురాబాద్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

**ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,మంత్రి పొన్నం, వోడితల ప్రణవ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం...**

హుజురాబాద్ మార్చి 18 జనతా న్యూస్ ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకొని బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని, దమ్మున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయింపులో భాగంగా బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏనాడు బీసీలను, ఎస్సీ రిజర్వేషన్లను,పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే బిసి రిజర్వేషన్ కేటాయించిందని అన్నారు. ఒక బీసీలకే కాకుండా ఎస్సీలకు కూడా రిజర్వేషన్ కేటాయించడం హర్షనీయమన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాలకు ప్రజా ప్రభుత్వం సమన్యాయం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోగానే 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఏవైతే హామీలు ఇచ్చారో ఒక్కొక్కటిగా అన్ని నెరవేరు- స్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలన్ని తూ.చా తప్పకుండా అమలు చేస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ తో రాష్ట్రంలోని బీసీలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటీ సరఫరాలో ఆటంకాలు ఉండవద్దు

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ పరిశీలన**



**వేములవాడ, మార్చి -19 :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రస్తుత వేసవి ఉన్నందున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని OHSR లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదు. పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు.మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీరులు జానకి, శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేడెక్కిన మానకొండూర్ రాజకీయం





**రసమయి ఫాం హౌస్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం**

**అడుగడుగునా అడ్డుకున్న పోలీసులు**

తిమ్మాపూర్, జనతా న్యూస్ : మానకొండూరు నియోజకవర్గం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య మాటల యుద్ధం తా స్థాయికి చేరుకునీ ఉద్రిక్త వాతావరణనికి దారితీసింది. సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణం, ఎల్ఓసిల కుంభకోణంలో ఎమ్మెల్యే డాక్టర్ ఖమ్మం పల్లి సత్యనారాయణ ప్రమేముంది అంటూ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన ఆరోపణలు రెండు పార్టీల మధ్య చిచ్చు రేపాయి. ఏంఆర్ఎఫ్ ఎల్వోసీల ఎలాంటి అవినీతి జరగలేదని నిరూపించకుంటే బెడ్ నుంచి మండలం గుండారంలోని రసమయి క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని పిలుపునిచ్చిన కాంగ్రెస్ నాయకులు బుధవారం నుస్లాపూర్ నుండి కార్ల లో ర్యాలీగా బయలుదేరారు. రేణికుంట వరకు వాహనాల ర్యాలీ చేరుకోగా కరీంనగర్ రూరల్ ఏసిపి శుభం ప్రకాష్ తో పాటు సిఐలు స్వామి, ప్రదీప్ లు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది కారులను తనిఖీ చేస్తూ కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన కాంగ్రెస్ నాయకులను చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కి తరలించారు.

**బెజ్జంకి లో ఉద్రిక్తత...**

కరీంనగర్ జిల్లా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని పేర్కొంటూ, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు బెజ్జంకి మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. చర్చకు రాని పక్షంలో గుండారంలోని ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించిన నేపథ్యంలో పోలీసులు అలర్ట్ అయ్యారు. కొందరు కాంగ్రెస్ నాయకులు వేర్వేరు మార్గాల నుండి బెజ్జంకి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకున్నారు. అప్పటికే సిద్దిపేట ఏసిపి మధుతో పాటు సబ్ డివిజన్ పరిధిలోని సిఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది బెజ్జంకి చౌరస్తాకు చేరుకుని భారీగా మోహరించారు. చౌరస్తా నుండి నాయకులు గుండారము వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. చౌరస్తాలో నినాదాలు చేస్తూ, అంబేద్కర్ విగ్రహంకు పూల మాలలు వేసి ప్ల కార్డులతో నిరసన తెలిపారు. నాయకులను వ్యాన్ లలో ఎక్కించి బెజ్జంకి పోలీస్ స్టేషన్ కి తరలించారు. బెజ్జంకి నుండి గుండారం లోని రసమయి ఫామ్ హౌస్ వరకు అంచెలు అంచెలుగా పోలీసులు చెక్ పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తూ నాయకులను ఆపేసారు. బెజ్జంకి చౌరస్తా నుండి రసమయి ఫామ్ హౌస్ వైపు కాంగ్రెస్ నాయకులు పరుగులు తీస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. కాగా గుండారం ఫామ్ హౌస్ లో పోలీసులు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను హౌస్ అరెస్టు చేశారు.

# బెజ్జంకిలో హై అలర్ట్

**పోలీసుల పహారాలో బెజ్జంకి టౌన్.**

**మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ ముట్టడికి ప్రయత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలు.**

**కాంగ్రెస్ కార్యకర్తలను అరెస్టు చేసి డీసీఎం వ్యాన్లలో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.**









జనత న్యూస్ బెజ్జంకి : ఎల్ వో సి లు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అసత్య ఆరోపణలు చేశారని, మానకొండూరు నియోజకవర్గం 6 మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు బెజ్జంకి మండల కేంద్రంలో గల అంబేద్కర్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే రసమయి చర్చకు రావాలని బుధవారం నిరసన వ్యక్తం చేశారు. అదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు గుండారం గ్రామంలో గల మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ ముట్టడికి బయలుదేరడంతో పోలీసులు అలర్ట్ ఐ వారిని అడ్డుకోవడంతో, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి, నిరసన శృతిమించడంతో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను బలవంతంగా డీసీఎం వ్యాన్లలో పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ తోపులాటలో ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి లు స్వల్ప అస్వస్థతకు గురై, పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. అయినా శాంతిభద్రతలే ప్రధానం అని భావించిన పోలీసులు వారిని బలవంతంగా డీసీఎం వాహనంలో స్టేషన్ కు తరలించారు. అయినప్పటికీ వివిధ మండలాల నుండి కార్యకర్తలు తరలి రావడంతో, నిరసన నిరంతరం కొనసాగింది. పోలీసులు సాయంత్రం వరకు నిబద్ధతతో వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా తమ విధులను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏ కవ్వంపల్లి దిష్టి బొమ్మ దహనం





తిమ్మాపూర్, జనతా న్యూస్ : మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు నుస్తులాపూర్ లో దహనం చేశారు. బుధవారం ఉదయం గుండారంలోని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఫామ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ నాయకుల యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నాయకుల తీరును ఖండిస్తూ కవ్వంపల్లి దిష్టిబొమ్మను టిఆర్ఎస్ నాయకులు నుస్తులాపూర్ చౌరస్తాలో దహనం చేస్తూ కవ్వంపల్లికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు గుండాల్లాగా వ్యవహరించారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో జరిగిన అవినీతిని ప్రశ్నించిన మాజీ ఎమ్మెల్యే రసమయి ఫాం హౌస్ పైకి దాడికి ప్రయత్నం చేయడం ప్రశ్నించే గొంతులను నొక్కడమేనని అన్నారు. కాంగ్రెస్ నాయకులు తీరు మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. తాము 10 ఏళ్లలో ఏనాడూ ఇలాంటి అరాచకాలకు పాల్పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నాయకులు వంతదుపుల సంపత్, పాశం అశోక్ రెడ్డి, బేతి శ్రీనివాస్ రెడ్డి, పెట్టమ్ రమేష్, వద్లూరి శంకర్, అశోధ శ్రీనివాస్, ఖమ్మం కృష్ణా, సంపత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న కేటీఆర్ పర్యటనను విజయవతం చేయాలి: గంగుల కమలాకర్



ఈనెల 23వ తేదీన కరీంనగర్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కరీంనగర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశాన్ని మాజీ మంత్రివర్యులు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన వారి క్యాంపు కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరీంనగర్ కు ఈనెల 23వ తేదీన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సమావేశానికి హాజరుకానున్నారని.. ఇదే సమావేశంలో ఏప్రిల్ 27వ తేదీన బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు వారు హాజరై దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. కావున నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరూ ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా శాఖ అధ్యక్షులు జివి రామకృష్ణారావు , మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు , బి ఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరి శంకర్ కరీంనగర్ మండల పార్టీ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసరపు శ్రీనివాస్ గౌడ్ , కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు , జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు మరియు పలువురు మాజీ కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకంగా అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్, జనతా న్యూస్: విద్యార్థులకు క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని మరియు క్రమశిక్షణతో అపూర్వ విజయాలు సొంతం చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి అన్నారు . బుదవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో "ఫ్లోరెంట్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా కృషిచేసి అన్ని రంగాలలో పై చేయి సాధించడమే కాకుండా ఘనవిజయాలు నమోదు చేసి సమాజంలో గర్వించదగ్గ విద్యార్థులుగా ఉండాలని సూచిస్తూ ప్రతి ఒక్కరూ వారికి నేర్పినటువంటి విషయాలను తూచా తప్పకుండా సాధన చేసి పట్టు సాధించినట్లయితే ఏ పోటీ పరీక్షల్లో అయిన విజయాన్ని సులభంగా సాధించడమే కాకుండా అత్యుత్తమ స్థానాల్లో స్థిరపడవచ్చని చెప్పారు. నేడు ప్రపంచంలో అనేక మార్పులు వస్తున్నాయని ముఖ్యంగా విద్యార్థులకు బోధించే మార్గాలు చాలా విప్లవమాత్మకంగా మారుతున్నాయని వీటన్నింటిని కూడా ఉపాధ్యాయులు దృష్టిలో పెట్టుకొని సరియైన మార్గంలో అమలు పరచడమే కాకుండా సత్ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. భారతదేశంలో విద్యార్థులకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని వీటిని సద్వినియోగం చేసుకున్నట్లయితే ఉన్నత స్థానాలలో స్థిరపడతారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు మరియు అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులు అన్ని రంగాల్లో పై చేయి సాధించడమే కాకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవడం చాలా హర్షించదగ్గ విషయమని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల స్థాయిలో నిపుణులైన ఉపాధ్యాయులచే అత్యుత్తమ శిక్షణ ఇప్పిస్తూ వారి విజయానికి కావలసిన వనరులను సమకూరుస్తున్నామని మరియు ప్రణాళికలను రూపొందించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు సైతం ఎంపిక చేస్తూ ముందంజలో నిలుపుతున్నామని చెప్పారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు కావలసినవి సమకూర్చడమే కాకుండా పిల్లల విద్యను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ లోటుపాట్లను సరిదిద్ది వారిని అగ్రస్థానంలో కొనసాగించే విధంగా కృషి చేయాలని చెప్పారు. వేడుకలలో వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి వివిధ రకాల పోటీ పరీక్షలలో మరియు ప్రతిభా పాటవ పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తూ చాలా చక్కటి ఫలితాలు సాధిస్తున్నందుకు పాఠశాల బృందానికి ప్రత్యేకంగా అభినందన తెలియజేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి వలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారంటీలను పాతరేసింది...

**420 హామీలకు బడ్జెట్లో నిధుల కేటాయింపులే లేవు...**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**



కరీంనగర్, జనతా న్యూస్: తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీల ను మరిచిపోయిందని, నూరు రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న మాటలను అటకెక్కించి ఈ బడ్జెట్లో ఆరు గ్యారంటీలను పాతరేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బుధవారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు . 420 హామీల గురించి బడ్జెట్లో ఎక్కడ నిధులు కేటాయించలేదన్నారు. బడ్జెట్ తో ముఖ్యంగా మహిళలు , వృద్ధులు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. ఆడపిల్లలకు కాంగ్రెస్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని, కళ్యాణ లక్ష్మి కింద అందిస్తామన్న తులం బంగారం విషయాన్ని మరిచిపోయిందన్నారు. 4,000 పింఛన్, మహిళలకు 2500 పథకాలకు ఈ బడ్జెట్ లో ఎటువంటి కేటాయింపులు చేయలేదని ఆయన మండిపడ్డారు. నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డ్ ల ఊసే లేదని , ఉద్యోగుల పి.ఆర్.సి కి సంబంధించి ఏలాంటి ప్రకటన చేయలేదన్నారు. కాంగ్రెస్ సర్కార్ చెప్పేదొకటి చేసేది ఒకటని, అధికారంలోకి రావడానికి కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి , నేడు ఆ విషయాలను మరిచిపోయిందన్నారు. కాంగ్రెస్ ను ఎవరు విశ్వసించడం లేదని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాటలు నీటి మూటలాంటివని, అబద్దాలు, మోసపూరిత మాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా కామెంట్ చేశారు.

## సీఎంఆర్ లక్ష్యం పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**



సిరిసిల్ల, మార్చి -19 : సీఎంఆర్ లక్ష్యం ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఖరీఫ్, రబీ సీజన్ రైస్ అప్పగింత, బ్యాంక్ గ్యారంటీ అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు రబీ సీజన్ 2023-24లో దిగుమతి చేసుకున్న ధాన్యం-2,56,343 టన్నులు , మొత్తం బియ్యం 1,74,313 ఇవ్వాల్సి ఉండగా, 1,43,656 టన్నులు ఇచ్చారు. అలాగే ఖరీఫ్ 2024-25 -దిగుమతి చేసుకున్న ధాన్యం-2,11,572 , మొత్తం బియ్యం-1,42,150 ఇవ్వాల్సి ఉండగా ఇప్పటిదాకా 21,103 ప్రభుత్వానికి అందజేశారు. ఆయా రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు త్వరితగతిన అందజేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రైస్ మిల్లులకు రోజు వారీ లక్ష్యాలు నిర్ణయించి, వాటిపై సమీక్షించాలని పేర్కొన్నారు. పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏ రైస్ మిల్స్ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయో గుర్తించాలని, నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. వారు సీఎంఆర్ ఎందుకు ఇవ్వడం లేదో తెలుసుకోవాలని, సరైన ప్రణాళిక రూపొందించి లక్ష్యం చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లక్ష్యం పూర్తి చేయడంలో రైస్ మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వసంతలక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## మాధకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

**యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, జనతా న్యూస్: మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన కూడా ఉందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డాగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులందరికీ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

## జిల్లాలో ఎలక్షన్స్ నిర్వహణ మరియు ఓటర్ నమోదు పక్కాగా నిర్వహిస్తాం : జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.




జగిత్యాల, జనతా న్యూస్: బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఆర్డీవోలు లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఎంతమంది ఓటర్స్ ఎన్ని పోలింగ్ స్టేషన్లో ఉన్నాయి అని రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఓటర్ నమోదు ప్రక్రియ ఇప్పటికప్పుడు షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫారం 6 ఫామ్ ద్వార ఎప్పటికపుడు కొత్తగా ఓటర్లు నమోదు కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. అలాగే ఫామ్ 8 ద్వారా చిరునామా అడ్రస్ మార్కులు చేర్పులు చేసుకోవచ్చని అన్నారు. బూత్ లెవెల్లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ,కలెక్టరేట్ పరిపాలన హకీమ్, ఆర్డీవోలు, మధు సుధను, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై న్యాయవాదుల హర్షం



కరీంనగర్, జనతా న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా 42 శాతం రిజర్వేషన్ ను ప్రకటిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా కోర్టులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం స్వీట్ల పంపిణీ జరిగింది. కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా చైర్మన్ కల్లేపల్లి లక్ష్మయ్య, స్టేట్ కో కన్వీనర్ భూక్య రజనీష్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా కన్వీనర్లు కొత్తకొండ శంకర్, నవాజ్, లింగంపల్లి శ్రీకాంత్, కో కన్వీనర్ సృజన్, సీనియర్ న్యాయవాదులు, పెంచాల లక్ష్మణ్ రావు, రాచకొండ ప్రభాకర్ , యం రాజేశం , గాదం స్వామి తేజ లతో పాటు సీనియర్ జూనియర్ న్యాయవాదులు, మహిళ న్యాయ వాదులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతపై విరివిగా తనిఖీలు నిర్వహించాలి

**ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, జనతా న్యూస్:** జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ హాస్టళ్లు, హోటళ్లు, ఆహారం తయారు చేసే కేంద్రాల్లో విరివిగా తనిఖీలు చేసి ఆహార నాణ్యత పాటించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఆహార నాణ్యత పై ఫుడ్ సేఫ్టీ జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఆహార కల్తీ, నాసిరకమైన ఆహారం తయారు చేయడం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ విషయంలో అనుబంధ శాఖల సమన్వయంతో కొన్ని బృందాలను నియమించుకోవాలని, వాటి ఆధ్వర్యంలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ముఖ్యంగా హోటళ్లు, ఐస్ పాయింట్లు, పండ్ల మార్కెట్లలో తనిఖీలు చేయాలని అన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకి సరఫరా అవుతున్న ఆహార వస్తువులు, వంటకు వినియోగిస్తున్న సరుకులను పరిశీలించాలని సూచించారు. జిల్లాలో చిరు తిండి అమ్మకాలు సాగిస్తున్న చిన్న వ్యాపారుల వివరాలు సేకరించాలని, ఆహారం తయారు చేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆహార సంబంధిత వ్యాపారం చేస్తున్న వ్యాపారం చేస్తున్నవారు నిబంధనలు పాటించక పోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆహారం అమ్మకాలు సాగించే చోట పరిశుభ్రమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం వినియోగదారులకు అందజేయాలని అన్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో నడుస్తున్న ఆహార తయారీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. హోటల్లు, హాస్టల్లో వంటగది, వాష్ ఏరియా శుభ్రంగా ఉంచాలని సూచించారు. వీధి అమ్మకం దారులకు ఫూర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ల ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సునీత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుజాత, డిడబ్ల్యూఓ సబిత, డిఎస్ఓ శ్రీనివాస్, డీఏవో భాగ్యలక్ష్మి, డిఇఓ జనార్ధన్ పాల్గొన్నారు.

## అమ్మవార్ల దయతో గెలిచా.. కరీంనగర్ కు రుణపడి ఉంటా...

**పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి...**

**నా విజయం కోసం కృషిచేసిన బిజెపి శ్రేణులు అందరికీ, వివిధ క్షేత్రాల బాధ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు...**

**బిజెపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి....**



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కొలువైన దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి అమ్మవార్ల దయ, దీవెనలతో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించానని, కరీంనగర్ కు రుణపడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ క్షేత్రాల బాధ్యులు , పట్టభద్రులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీగా తన బాధ్యతను నెరవేర్చడానికి తగిన కార్యాచరణ తో ముందు కొనసాగుతానని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం శాసన మండలిలో గళం విప్పుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతర కృషి చేస్తానన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాజమాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్, బండ రమణారెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జైలును సందర్శించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం

**పోలీసు కమీషనర్ వెంట జైలు సందర్శనలో పాల్గొన్న ప్రొబేషనరీ ఐపీఎస్ వసుంధర యాదవ్.**




కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ నూతన పోలీస్ కమీషనర్ గా భాధ్యతలు తీసుకున్న శ్రీ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారంనాడు కరీంనగర్ జైలును సందర్శించారు. జైలు సెక్యూరిటీని పరిశీలించారు. జైలులో ఉన్న పరిశ్రమలను, అందులో ఉత్పత్తి అవుతున్న స్టీల్ ఫర్నిచర్ , అగరుబత్తిల తయారీ కేంద్రం, ఫినాయిల్ తయారీ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం జైలులో ఖైదీల కొరకు ఏర్పాటు చేయబడిన వంటశాల, క్యాంటీన్ , ఫోన్ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన రూము, ములాఖత్ రూము, లైబ్రరీ, ఖైదీలు వుండే బ్యారక్ గదులు , ఆసుపత్రి , మహిళా జైలులను సం దర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో వారు మాట్లాడారు వారి యోగ క్షేమాలు అడి గి తెలుసుకున్నారు. జైలు అధికారులతో సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరును గూర్చి ఆరాదీశారు. జైలును పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు , పెట్రోల్ బంక్ ద్వా రా ప్రజలకు సమర్ధవంతంగా సేవలందిస్తున్నందుకు జైలు అధికారులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి . విజయ డేని, జిల్లా జైలు మెడికల్ అధికారి వేణుగోపాల్, జైలర్ బి రమేష్ డిప్యూటీ జైలర్లు శ్రీనివాస రెడ్డి , సుధాకర్ రెడ్డి , రమేష్ , అజయ్ చారి సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు కృషి చేస్తా

**పోలీసుల తీరు పైన అసంతృప్తి వ్యక్తం చేసిన వెంకటయ్య**

**తెలంగాణ రాష్ట్ర SC-ST కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**






తిమ్మాపూర్, జనతా న్యూస్ : తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం నెలకొల్పిన మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణకు నోచుకోలేదు. మండలంలోని అఖిలపక్ష నాయకులు 10 రోజులుగా మహనీయుల విగ్రహాల ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు బుధవారం దీక్ష శిబిరానికి ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్య చేరుకొని తన సంఘీభావాన్ని ప్రకటించారు అక్కడే ఉన్న ముసుగు విగ్రహాలను ఆయన పరిశీలించారు. రెండేళ్లుగా విగ్రహాలను

ఆవిష్కరించకపోవడం చాలా బాధాకరం అన్నారు. మానకొండూరు ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ తో, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ను, ఆర్టీసీ ఎండి సజ్జనార్ తో మాట్లాడి ఒక లెటర్ పెట్టి విగ్రహాల ముసుగులు తొలగించేల చెప్తాను అని, సమస్య పరిష్కారం అయ్యేంతవరకు నా యొక్క పాత్ర నిర్వహిస్తాను అని అన్నారు. ఇది కాకుంటే ముఖ్యమంత్రిని కలిసి చెబుతానని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ స్పష్టం చేశారు. రిలే నిరాహార దీక్షను విరమింప చేసుకోవాలని తాను తన అభిప్రాయాన్ని చెప్పారు. జేఏసీ నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. ఏప్రిల్ మాసం అంటే మహనీయుల మాసం అని, సజ్జనార్ కు లెటర్ పంపిస్తాను, తప్పకుండా ఏప్రిల్ నెలలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ చేయవలసిందనని అన్నారు. ఒక పోలీస్ అధికారి ఆపితే ఆపడం ఏంది, ఇప్పటికైనా రాష్ట్రంలో ఇష్యూ తీసుకొచ్చి అయినా చట్టబద్ధంగా మేము చర్యలు తీసుకొని ఇక్కడ మహనీయుల విగ్రహాలను ఆవిష్కరణ తప్పకుండా జరిపిస్తాను అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సుగుర్తి జగదీశ్వర చారీ, దుంద్ర రాజయ్య, వంతడ్పుల సంపత్, మేడి అంజయ్య, తెలుగు ఆంజనేయులు, శంకర్ కొమురయ్య, రాములు, కమలాకర్, జలపతి, తదితరులు పాల్గొన్నారు.

**పోలీసుల తీరిపోయే అసంతృప్తి...**

ఎస్సీ ఎస్టీ కమిషనర్ అంటే రాజ్యాంగబద్ధమైన నేను కరీంనగర్ జిల్లాకు వస్తున్న అంటే పోలీసు వారు నన్ను రిసీవ్ చేసుకోలేధని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ జిల్లాలో పోలీసు వ్యవస్థ దౌర్భాగ్యంగా ఉందనీ తెలుస్తుందన్నారు. నేను ఎన్నో జిల్లాలు తిరిగిన అని, ఈ జిల్లాకు వస్తున్న అంటే పోలీసులు నన్ను పోలీసు రిసీవ్ చేసుకోవాలి, తర్వాత సెండ్ ఆఫ్ చేయాలి అని అన్నారు.

## చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!

ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫొటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

# మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి


**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 వేల మంది యువకులకు రాజీవ్ యువ వికాస పథకం అమలు**

**ఏదులాపురం మున్సిపాలిటీ టిసివి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**



ఖమ్మం, మార్చి -19: మైనారిటీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ టిసివి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీ లో, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. మైనారిటీ సోదరుల కోరికలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. దేశంలో ప్రజలందరూ సమానంగా ఉండాలని తమ ప్రభుత్వం, పార్టీ ఉద్దేశ్యమని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా మరో అద్భుతమైన పథకాన్ని రూపొందించడం జరిగిందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల నుంచి 5 లక్షల రూపాయల వరకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 5 వేల మందికి తగ్గకుండా ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సోదరులకు ఈ పథకం వర్తింపజేస్తామని అన్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు అర్హులను ఎంపిక చేసి లబ్దిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్న అన్ని మసీదులో త్రాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేసే విధంగా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని, ప్రతి మసీదుకు లక్ష రూపాయల చొప్పున పండుగ లోపు నిధులు విడుదల చేస్తామని మంత్రి అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మైనారిటీ సోదరులకు ఉపయోగపడే విధంగా షాదీఖానా నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. పాలేరు నియోజక వర్గంలో ఖబరస్తాన్ ఇబ్బందులను రాబోయే కొన్ని రోజులలో తీర్చడం జరుగుతుందని అన్నారు. కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లోని మసీదులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈద్ గా అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అన్నారు. గత సెప్టెంబర్ మాసంలో వచ్చిన భారీ వరదల సమయంలో మైనారిటీ సోదరుడు సుభాని ధైర్యంతో అనేక మంది ప్రాణాలు కాపాడారని, రంజాన్ పండుగ సందర్భంగా సంబంధిత సోదరునికి ఇందిరమ్మ ఇండ్ల కాలనీలో ఒక ఇంటిని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హిందూ, ముస్లింలు గంగా జమున తహజిబ్ లాగా ఎల్లప్పుడూ కలిసి ఉండాలని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి మసీదులో విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, పోలీస్ భద్రత వంటి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపిడివో కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

## కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

**2025 ఐపీఎల్‌కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- బెంగళూరు మ్యాచ్‌తో ఈ మెగా లీగ్‌కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్ ఉండనున్నాయి. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు. ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్‌కు మాత్రమే ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది.**

ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్‌కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్‌కతా వేదికగా కేకేఆర్- ఆర్సీబీ మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్?కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్?లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ' అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్‌స్పోర్ట్స్‌తో చెప్పారు.

### కోల్‌కతా- లఖ్‌నవూ మ్యాచ్ రీషెడ్యూల్!

2025 ఐపీఎల్?కు మరో 3 రోజులే మిగిలి ఉంది. మార్చి 22న ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఫుల్ షెడ్యూల్ వచ్చేసింది. అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ నెగ్గడమే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాయి. అయితే ఏప్రిల్ 06న కోల్‌కతా నైట్‌రైడర్స్ - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్? జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్?కు కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. కానీ ఆ మ్యాచ్?ను రీ షెడ్యూల్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే? ఏప్రిల్ 06 ఆదివారం రోజున శ్రీ రామ నవమి ఉంది. ఈ పండగ సందర్భంగా ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఊరేగింపులు జరిగే అవకాశం ఉంది. అయితే ఊరేగింపులకు, మ్యాచ్‌కు భద్రత కల్పించడం పోలీసులకు సవాల్‌తో కూడుకున్న పని. అందుకే ఈ మ్యాచ్ నిర్వహణపై సందిగ్ధం నెలకొంది. భద్రతా కారణాల వల్ల మ్యాచ్‌ను రీ షెడ్యూల్ చేసే ఛాన్స్? ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా, ఈ విషయంపై క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్ అధ్యక్షుడు స్నేహశీశ్ గంగూలీ సిటీ పోలీస్‌తో రెండుసార్లు చర్చించారు. కానీ, పోలీసుల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదని తెలుస్తోంది. 'విభాగాల వారీగా వారికి ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. అందుకే సెక్యూరిటీ కల్పించలేమని చెబుతున్నారు. ఒకవేళ పోలీసుల సెక్యూరిటీ లేకపోతే ఏప్రిల్ 6న మ్యాచ్ కోసం వచ్చే 65 వేల మందికి పైగా వచ్చే ప్రేక్షకులను కంట్రోల్ చేయడం చాలా కష్టమవుతుంది' 'మార్చి 22న ఓపెనింగ్ సెర్మనీని గ్రాండ్‌గా నిర్వహించేందుకు రెడీ అయ్యాం. దాదాపు 35 నిమిషాల పాటు ఈవెంట్స్? ఉండనున్నాయి. చాలా ఏళ్ల తర్వాత ఈడెన్ గార్డెన్స్?లో ఓపెనింగ్ సెర్మనీ జరుగుతోంది. ఫస్ట్ మ్యాచ్? చూసేందుకు ఫ్యాన్స్? ఆసక్తి చూపించారు. దీంతో టికెట్లకు బాగా డిమాండ్ ఏర్పడింది' అని స్నేహశీశ్ వెల్లడించారు. కాగా తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా- బెంగళూరు జట్ల మధ్య జరగనుంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
Regional
గురువారం 20 మార్చి 2025




## వరుస సినిమాలతో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్‌లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.



## ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా

**షాలినీ పాండే**

'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



## స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్

నిధి అగర్వాల్ ఈ పేరు ప్రస్తుతం నెట్టింట్లో హాట్ టాపిక్‌గా మారిపోయింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తూ ఇరుక్కున్న వారిలో నిధి అగర్వాల్ పేరు కూడా వినిపిస్తోంది. త్వరలోనే ఈ హీరోయిన్ ని అరెస్ట్ చేస్తారంటూ సోషల్ మీడియాలో మెయిన్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా నిధి అగర్వాల్ ప్రేమ ముచ్చట్లు కోలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారుతున్నాయి. ఈ హీరోయిన్ తమిళ హీరోలలో ప్లే బాయ్ ఇమేజ్ సంపాదించిన నటుడు శింబుతో ప్రేమలో ఉందని చాలా రోజుల నుండి వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ మధ్యకాలంలో ఈ వార్తలు వచ్చి వైరల్ అయినప్పుడు అదంతా ఏమీ లేదు. నేను కేవలం ఆయనతో సినిమా మాత్రమే చేసాను రిలేషన్ లాంటిది ఏది లేదు అని కొట్టి పారేసింది. కానీ మరోసారి నిధి అగర్వాల్ శింబుల ప్రేమ వార్తలు కోలీవుడ్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతున్నాయి.అయితే శింబుతో నిధి అగర్వాల్ ప్రేమలో ఉందని వీరిద్దరి ప్రేమ నిజమేనని ప్రేమ మాత్రమే కాదు ఇద్దరు డేటింగ్ కూడా చేస్తున్నారని శింబు ఇంటికి నిధి అగర్వాల్ ఈ మధ్యనే షిఫ్ట్ అయినట్టు తెలుస్తోంది. అంతేకాదు నిధి అగర్వాల్ ఇంట్లో వాళ్ళు శింబుని అల్లుడుగా చేసుకోవడానికి అస్సలు ఒప్పుకోవడం లేదట. దాంతో శింబు తల్లిదండ్రులనైనా ఒప్పించి ఈ పెళ్లి చేసుకుందామని నిధి శింబు ఇంటికి మకాం మార్చినట్టు తెలుస్తోంది. మరి నిజంగానే శింబు నిధి అగర్వాల్ ప్రేమించుకున్నారా.. కోలీవుడ్ మీడియాలో వస్తున్న వార్తల్లో ఉన్న నిజమెంత అనేది తెలియాల్సి ఉంది.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com